
# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక



సూర్యాపేట | సోమవారం | 08-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:316 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## మా పేరుతో మోసాలు

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తమ సంస్థ పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలను అప్రమత్తం చేసింది. కొందరు వ్యక్తులు, ఏజెన్సీలు తమ సినిమాలలో అవకాశాలు ఇప్పిస్తామంటూ నకిలీ క్యాస్టింగ్ కాల్స్ నిర్వహిస్తున్నారని, వాటిని నమ్మవద్దని స్పష్టం చేసింది. తమ సంస్థకు సంబంధించిన ఏ ప్రకటన అయినా తమ అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా మాత్రమే వెలువడుతుందని తేల్చిచెప్పింది.

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు

# సర్వం సిద్ధం

**నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క**

- కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం
- యువతకు కొలువులు, రైతులకు దన్ను, మహిళలకు భరోసా ఇచ్చామన్న ముఖ్యమంత్రి
- తెలంగాణను దేశ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణలో కొత్త లెక్క మొదలవుతుందని వ్యాఖ్య
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్7,(నిజం చెప్తుతాం)**
సోమవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్టాత్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక తరుణంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. "జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి" అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు.



### కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు

# అవినీతి పార్టీలే

- ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా
- హామీల అమలుపై చర్చకు రావాలంటూ సీఎం రేవంత్‌కు సవాల్
- నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు ఏమైందని నిలదీత
- కేసీఆర్ పోయి రేవంత్ వచ్చినా, పాలనలో మార్పు లేదని విమర్శ
- కేసీఆర్ పోయి రేవంత్ వచ్చారంతే... అందులో మాత్రం మార్పేమీ లేదు: కిషన్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్7,(నిజం చెప్తుతాం)**
కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఎలాంటి తేడా లేదని, ఈ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ 'రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన' పేరుతో ఆదివారం మహా ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలపై ఒక చార్జ్‌షీట్‌ను విడుదల చేశారు.




### హైదరాబాద్‌లో ఆగని

# ఇండిగో కష్టాలు

- ఆదివారం 117 విమానాలు రద్దు
- హైదరాబాద్‌లో ఆరో రోజూ కొనసాగిన ఇండిగో విమానాల రద్దు
- ప్రయాణికుల ఆందోళనతో ఎయిర్‌పోర్టులో పెరిగిన భద్రత

**హైదరాబాద్,డిసెంబర్7,(నిజం చెప్తుతాం)**
హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ఇండిగో విమానాల రద్దు పరంపర ఆరో రోజూ కొనసాగింది. ఆదివారం ఏకంగా 117 సర్వీసులను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. వరుసగా విమానాలు రద్దు కావడంతో వేలాది మంది తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.




### ఏపీలో స్క్రబ్ టైఫస్

# కలకలం

- నాలుగుకు చేరిన మరణాలు
- ఆంధ్రప్రదేశ్‌లో విజృంభిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధి
- కృష్ణా జిల్లాలో స్క్రబ్ టైఫస్‌తో వ్యక్తి మృతి

**అమరావతి,డిసెంబర్7,(నిజం చెప్తుతాం)**
ఆంధ్రప్రదేశ్‌లో స్క్రబ్ టైఫస్ వ్యాధి ఆందోళన కలిగిస్తోంది. పురుగు కాటు ద్వారా వ్యాపించే ఈ వ్యాధి కారణంగా రాష్ట్రంలో మరణాలు సంభవిస్తున్నాయి. తాజాగా కృష్ణా జిల్లాలో మరో వ్యక్తి స్క్రబ్ టైఫస్‌తో మృతి చెందడంతో, మొత్తం మృతుల సంఖ్య నాలుగుకు చేరింది.

### కేసీఆర్ దీక్ష ఫలితంగా వచ్చిన విజయాన్ని

# స్మరించుకోవాలి

- ప్రతి నియోజకవర్గంలో సంబరాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆదేశం
- వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్
- రాష్ట్రవ్యాప్త సంబరాలకు పిలుపునిచ్చిన కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్7,(నిజం చెప్తుతాం)**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన చారిత్రక దినమైన డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా 'విజయ్ దివస్' వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలించిన రోజును పండుగలా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు ఆదివారం పార్టీ నాయకులతో సమావేశమైన కేటీఆర్, ప్రతి నియోజకవర్గ, మండల, మున్సిపాలిటీ స్థాయిలో సంబరాలు చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో డిసెంబర్ 9 ఒక మైలురాయి అని, ఆ రోజును ప్రజలందరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

### కడప మేయర్ ఎన్నికకు

# నోటిఫికేషన్ విడుదల

**ఈ నెల 11న ప్రత్యేక సమావేశంలో కొత్త మేయర్ ఎన్నిక**

- అవినీతి ఆరోపణలతో మాజీ మేయర్ సురేష్ బాబు తొలగింపు
- ఎన్నికను సవాల్ చేస్తూ హైకోర్టులో మాజీ మేయర్ పిటిషన్




**అమరావతి,డిసెంబర్7,(నిజం చెప్తుతాం)**
కడప నగర పాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 11వ తేదీన ప్రత్యేక సమావేశం నిర్వహించి కొత్త మేయర్‌ను ఎన్నుకోనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ నోటిఫికేషన్ జారీ చేశారు. నోటిఫికేషన్ ప్రకారం, ఈ నెల 11న ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, ఎక్స్-అఫీషియో సభ్యులు పాల్గొని నూతన మేయర్‌ను ఎన్నుకుంటారు. అవినీతి, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో వైసీపీ నేత, నాటి మేయర్ వి. సురేష్ బాబును పదవి నుంచి తొలగించిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా నియమించారు. ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం మరో ఐదు నెలల్లో ముగియనుండటంతో, నగర అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పూర్తిస్థాయి మేయర్‌ను ఎన్నుకోవడం అనివార్యంగా మారింది.




### మదీనగూడలో నాలా ఆక్రమణల


# తొలగింపు

**హైదరాబాద్,డిసెంబర్7, (నిజం చెప్తుతాం)**
మదీనగూడలో నాలా ఆక్రమణల తొలగింపును హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ చేపట్టింది. ఆదివారం మియాపూర్ పటేల్ చెరువు నుంచి గంగారం చెరువు వరకు నాలా ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. మదీనగూడలో నాలా ఆక్రమించి ప్రహరీ నిర్మించినట్లు స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు నాలా పరిశీలించి, ఆక్రమణల తొలగించారు.

## భగవద్గీత ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శం


- ఉడుపి పుట్టిగే మఠంలో పవన్ కల్యాణ్‌కు 'అభినవ కృష? దేవరాయ' బిరుదు
- పీఠాధిపతి సుగుణేంద్ర స్వామీజీ చేతుల మీదుగా సత్కారం
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే 21 స్థానాల్లో పోటీ చేశానన్న పవన్
- ధర్మ స్థాపనకే తన రాజకీయ ప్రస్థానమని స్పష్టీకరణ
- పవన్ కల్యాణ్ కు 'అభినవ కృష? దేవరాయ' బిరుదు ప్రదానం చేసిన ఉడుపి పీఠాధిపతి

**అమరావతి,డిసెంబర్7, (నిజం చెప్తుతాం)**
ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉడుపిలో ఆయనకు 'అభినవ కృష? దేవరాయ' అనే బిరుదును ప్రదానం చేశారు. కరా?టకలోని ఉడుపి పర్యాయ పుట్టిగే శ్రీకృష? మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ గీతోత్సవ కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఈ బిరుదును పవన్ కల్యాణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భగవద్గీత ప్రాముఖ్యత, ధర్మం, తన రాజకీయ ప్రయాణం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి తాను ఉప ముఖ్యమంత్రిగానో, ప్రజాసేవకుడిగానో రాలేదని, ధర్మాన్ని అన్వేషించే ఒక వినయపూర్వక సాధకుడిగా మాత్రమే వచ్చానని పవన్ స్పష్టం చేశారు.



## శాసనసభలో లోపాలున్నాయి

- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ
- ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటులో జాప్యంపై తీవ్ర ఆగ్రహం
- సభా కమిటీలు, డిప్యూటీ స్పీకర్ నియామకాలు చేపట్టలేదని విమర్శ



**హైదరాబాద్,డిసెంబర్7,(నిజం చెప్తుతాం)**
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని, ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారుస్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# అమరజీవి జోజిరెడ్డికి ఘన నివాళి

పాలకవీడు డిసెంబర్ 7 నిజం చెబుతా%శీ% న్యూస్ సీనియర్ నాయకులు అమరజీవి గుండ్ర జ్యోజిరెడ్డి ఐదో వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఈ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్సిపిఎం సీనియర్ డివిజన్ నాయకులు గుండ్ర జోజి రెడ్డి గారి 5వ వర్ధంతిని గుడుగుంట్ల పాలెం లో ఘనంగా నిర్వహించడం జరిగింది వారి చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకీడు మండల ప్రాంతంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి ప్రజాతంత్ర ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాడని అంతేకాకుండా అనేక నిర్బంధాలు వచ్చినప్పుడు నిర్బంధాలు లెక్కచేయకుండా ఎర్రజెండాను కాపాడడంలో అతని పాత్ర మరువలేని ఆయన కొనియాడారు ఆయన ఆశయాలు సాధించాలంటే రాబోయే పంచాయతీ ఎన్నికల్లో సీపీఎం పార్టీని



ప్రజలు గెలిపించాలని ఆయన కోరారు సిపిఎం పార్టీ గెలుపు ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళిని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దొంగల వెంకటయ్య మండల నాయకులు దిద్దకుంట్లపురుషోత్తం రెడ్డి రామ్ రెడ్డి కుమార్తె సుజాత మరియు అల్లుడు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన మహనీయుడు అంబేద్కర్

**- అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ కమిటి ప్రెసిడెంట్ రమేష్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లో స్థానిక పేద ప్రజల అభ్యున్నతికి బాటలు వేస్తూ.. మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్పర్సన్ శరాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించిన అంబేద్కర్ భవనంలో జనచైతన్య అసోసియేషన్ వారు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్. బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించకుంటే రిజర్వేషన్లు, ఇతర ప్రయోజనాలు బడుగు, బలహీన వర్గాలకు అందేవి కావని గుర్తుచేశారు. రిజర్వేషన్లు కల్పించటంతో చాలా మంది విద్యా, రాజకీయాలు, వైద్యరంగంలో రాణిస్తున్నారన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. అంబేద్కర్ భవన్ నూతన కమిటి కీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. భవనంను అన్ని వర్గాల ప్రజల అధికార సమావేశాలకు, అభివృద్ధికి అనుగుణంగా కొనసాగించాలని సూచించారు. అసోసియేషన్ వారి అభ్యర్థన మేరకు కార్పొరేటర్ తన సొంత ఖర్చులతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడుతానని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుపమని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంబేద్కర్ భవన్ గోపినగర్ బీసీ హాస్టల్ విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ కిట్స్ ను







బహుమానంగా ప్రకటించారు. అంబేద్కర్ భవన్ నూతన కమిటి కీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసారు. ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లేబర్ కమీషనర్ కోలా ప్రసాద్, అడ్వకేట్ రాజేశ్వర్ రావు, బీసీ హాస్టల్ వార్డెన్ సమీర్, అంబేద్కర్ భవన్ జనచైతన్య అసోసియేషన్ కమిటి ప్రెసిడెంట్ రమేష్, పురం విష్ణువర్ధన్ రెడ్డి, ముసలయ్య, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, సలహాదారులు నర్సింహా, ఆనంద్, ప్రవీణ్, తుకారాం, దస్తగిర్, వెంకటేష్, అజాజ్, యేసు, రాములు, దేవి ప్రసాద్, గండయ్య, సాయినాథ్, సందీప్, జానచైతన్య అసోసియేషన్ సభ్యులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చొల్లేడు 4వ వార్డు సభ్యునిగా నాకు అవకాశం ఇవ్వండి

**- స్టూల్ గుర్తు అభ్యర్థిగా బుడిగపాక రాంబాబు**

మునుగోడు డిసెంబర్ 07 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని చొల్లేడు గ్రామంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ చొల్లేడు గ్రామ పంచాయతీ 4వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బలపరిచిన



బుడిగపాక రాంబాబు ఇంటింటికి తిరిగి స్టూల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.గెలిపిస్తే 4వ వార్డు సభ్యునిగా అభివృద్ధి చేసి అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ 4వ వార్డు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

**- సర్పంచ్ అభ్యర్థి కదిరే లింగయ్య**

మునుగోడు డిసెంబర్ 07 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామంలో మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ కదిరే లింగయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం, ప్రతి ఇంటి అవసరం కోసం, ప్రతి కుటుంబ భవిష్యత్తు కోసం, ముందుకు వచ్చాను అన్నారు. రాజకీయ స్వార్థం కోసం కాదని గ్రామ సేవ కోసం ఈ ఎన్నికల బారిలో దిగానని తెలిపారు. తన కొంత కాలంగా నేను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉ ంటూ గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని అందుకు ఆశీర్వదించండి, అని తన కత్తెర గుర్తు పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మహిళల, యువతకు



ఉపాధి అవకాశాలు మౌలిక వసతులు పై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, మహిళలు, యువత పాల్గొని మద్దతు పలికారు...

# ఒక అవకాశం ఇవ్వండి అవినీతికి పాల్పడకుండా సేవలందిస్తా

**- వాగ్దానాలు అమలు చేస్తానని హనుమంతుని సాక్షిగా ప్రమాణంలి**
**- ఒకసారి ఆశీర్వదించాలని రామగిరి స్వతంత్ర అభ్యర్థి నిమ్మల సరిత - సత్యనారాయణ వేడుకోలు**

శాలిగౌరారం డిసెంబర్ 7( నిజం చెపుతాం) రామగిరి గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే అవినీతికి పాల్పడకుండా,ఎవ్వరి మీద పెత్తనం చెలాయించకుండా రామగిరి గ్రామ ప్రజలకు సేవలందిస్తానని శాలిగౌరారం మండల పరిధిలోని రామగిరి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి నిమ్మల సరిత -సత్యనారాయణ ప్రజలను కోరారు.ఆదివారం రామగిరి గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంజనేయస్వామి సాక్షిగా నేను చేస్తున్న వాగ్దానాలన్నీ అమలు చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగిరి ప్రజలు నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో వాటర్ ప్లాంట్ ని ఏర్పాటు చేసి రామగిరి ప్రజల దాహార్తిని తీరుస్తానని,ప్రతి





బజారుకు వీధిలైట్ల ఏర్పాటు చేసి,తాగునీరు,సాగు నీరు సమస్య లేకుండా చూస్తానని,నిరంతరం డ్రైనేజీని పరిశుభ్రంగా ఉండేలా చూస్తానని అన్నారు.గౌరారం ప్రాజెక్టు పక్కనున్న వ్యవసాయ భూములకు వెళ్లే దారి గుంతల మయంగా ఉండి రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,గెలిచిన వెంటనే దానిని అభివృద్ధి చేస్తానని అన్నారు.గ్రామంలో ఎలాంటి తగాదాలు వచ్చిన పక్షపాతం లేకుండా పెద్ద మనుషుల సమక్షంలోనే ఇరువురికి న్యాయం జరిగేలా చూస్తానని,గ్రామంలోని పిల్లలందరికీ విద్యాపరంగా,క్రీడలపరంగా ప్రోత్సహిస్తానని అన్నారు.గ్రామంలో ఎవ్వరికీ ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.కావున రామగిరి గ్రామ ప్రజలు ఆలోచించి బీసీ బిడ్డనైన తనని గెలిపించాలని నిమ్మల సరిత సత్యనారాయణ గ్రామ ప్రజలను వేడుకున్నారు.

# ప్రజాసేవలో అడుగులు వేస్తున్న పల్లె సంతోష్ ఎస్ఎస్సి బ్యాచ్ ఘన అభినందనలు

ఆలేరు డిసెంబర్ 7 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-06 బ్యాచ్ కు చెందిన తోటి మిత్రుడు పల్లె సంతోష్ గ్రామాభివృద్ధి లక్ష్యంగా,ప్రజాసేవను ధ్యేయంగా చేసుకుని సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తుండటంతో ఆయనకు మద్దతుగా ప్రోత్సాహకరంగా,మానసిక ధైర్యాన్ని పెంపొందించేందుకు ఎస్ఎస్సి బ్యాచ్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో 2005-06 బ్యాచ్ తరఫున సంతోష్ ను శాలువాతో ఘన సత్కారం చేసి,ఆశీస్సులను,సంఘీభావాన్ని తెలియజేశారు.స్నేహితుల్లో ఒకరు రాజకీయంగా ఎదుగుతున్న సందర్భంలో,మన అందరం ఐక్యంగా ఆయనకు అండగా నిలవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణంగా నిలిచింది.కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి పల్లె సంతోష్ తో పాటు ఎస్ఎస్సి బ్యాచ్కు చెందిన మిత్రులు కుందెన చైతన్య,వస్పరి సంపత్ కుమార్,వస్పరి సాగర్,మచ్చ అనిల్,జూకంటి కృష్ణ స్వామి



తదితరులు పాల్గొన్నారు.మన మిత్రుడు ప్రజాసేవలో అడుగుపెడుతుండటంతో,గ్రామ అభివృద్ధి దిశగా కొత్త ఆశలు వెల్లివిరుస్తున్నాయి.సర్పంచ్ ఎన్నికల్లో పల్లె సంతోష్ విజయం సాధించి,ప్రజల సేవలో మరింత ముందుకు సాగాలని 2005-06 బ్యాచ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# నన్ను గెలిపించండి గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తా

**- సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు**

ఆత్మకూర్ (ఎం) డిసెంబర్ 7 (నిజం చెపుతాం) ఆత్మకూరు మండల పల్లెపహాడ్ గ్రామ లో సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సూగురు స్రవంతి హరిబాబు గ్రామంలో గడపగడపకు తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు.మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట ఇస్తూ గ్రామంలో ప్రతి సమస్యలకు ముందుండి పని చేస్తా అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ కాంగ్రెస్ పార్టీ పార్టీ నాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సహకారంతో శ్యామ్ నగర్ ను అభివృద్ధి చేస్తా

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 7: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో శ్యాంనగర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని స్థానిక ఏకగ్రీవ సర్పంచ్ ఓరుగంటి రజిత బాబురావు అన్నారు. భూపాలపల్లి మండలం శ్యాంనగర్ గ్రామ సర్పంచిగా రజిత బాబురావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్తుల సహాయ సహకారాలతో తాను ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషాన్నిచ్చిందని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన పార్టీలకతీతంగా పనిచేస్తానని, గ్రామాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికైనందుకుగాను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



రావుకు, గ్రామస్తులకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సీఐటీయూ 5వ రాష్ట్ర మహా సభలు

జడ్చర్ల డిసెంబర్ 7 (నిజం చెపుతాం) సీఐటీయూ 5వ రాష్ట్ర మహా సభలు మెదక్ లో జరుగుతున్నవి మునిసిపల్ నుండి డెలిగేట్ గా మునిసిపల్ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటేష్ పాలుగోన్నారు. సీఐటీయూజాతీయ ఉపాధ్యక్షురాలుకామ్రేడ్ హేమలత గారు కేంద్రం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్స్ లను వెంటనే వెనక్కి తీసుకోక పోతే రాబోయే రోజులలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటం చేస్తారు అని,హెచ్చరించారు, బీవీ రాఘవులు మాట్లాడుతూ ఈ దేశంలో పెట్టుబడి దారుల సంపాదన పెరిగింది అని కార్మికుల వేతనాలు పెరగడం లేదని,,జాతీయ కోశాధికారి కామ్రేడ్ సాయిబాబామాట్లాడుతు,కార్మికవర్గంఅంత ఏకం పోరాడి మన కార్మిక హక్కులుకాపాడుకోవాలిఅన్నారుసీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో కేంద్రము తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా



తీర్మానం చేసి పంపాలని, ఎల్లుండి నుండి జరగబోయే గ్లోబల్ సమిటీ లో కార్మికసంఘాలకుఆహ్వానంపంపాలి, గ్లోబల్ సమ్మిట్ లో కార్మికుల చట్టాలనుహరిస్తున్న కేంద్రప్రభుత్వం గురించి చర్చలు చేయాలి అని అన్నారు,...

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రఘుమారెడ్డి

జడ్చర్ల డిసెంబర్ 7,ంనిజం చెపుతాం) జడ్చర్లలో బిఆర్ఎస్కు భారీ షాక్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నాయకుడు రఘుమారెడ్డి మండలంలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రఘుమారెడ్డి ఆదివారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలెం సుదర్శన్ గౌడ్ పెరుమళ్ళ రామిరెడ్డి ఇతర సీనియర్ నాయకులు నాయకులు పాల్గొన్నారు



# జాతీయ రాజ్యాంగ దినోత్సవం శుభ సందర్భంగా సన్మాన గ్రహీతలకు శుభాకాంక్షలు

జడ్చర్ల డిసెంబర్ 7 (నిజం చెపుతాం)జాతీయ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్లోని తెలంగాణ సాంస్కృత పరిషత్లో జరిగిన కార్యక్రమంలో, షాద్నగర్ న్యాయవాదులు సబియా సుల్తానా, సన్నిధానం కృష్ణ శర్మ, సోషల్ యాక్టివిస్టులు మఠం శశిధర్ , జి. శ్యాంసుందర్, లను ఘనంగా సన్మానించి, మెమెంటోలు అందించినందుక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.ఇలాంటి రాష్ట్రస్థాయి ఫోరం వేదికపై మా మిత్రులను సన్మానించడం నాకు ఎంతో సంతోషంతో పాటు గర్వకారణం. ఒక మహిళా న్యాయవాదిగా గత 30 సంవత్సరాలుగా అచంచల సంకల్పంతో, పట్టుదలతో న్యాయవాద వృత్తిలో ఎదుగుతూ, తన తల్లి దండ్రులు ఆశయాన్ని సాకారం చేస్తూ, అనేక కేసులు, చట్టపరమైన సమస్యలను పరిష్కరిస్తూ ఒక ఉన్నత స్థాయికి చేరుకోవడం నిజంగా అభినందనీయం.ఇటీవల ఆమెను షాద్నగర్ డిస్ట్రిక్ట్ కోర్టు స్పెషల్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా (పి పి) నియమించడం, ఆమె కృషి, ప్రతిభ, నిబద్ధతకు నిదర్శనం. సమర్థవంతమైన న్యాయవాదిగా మాత్రమే కాదు, షాద్నగర్ మహిళా



వర్గానికి ఒక దిక్సూచి, యువ మహిళా న్యాయవాదులకు ఒక స్ఫూర్తిదాయక ఆదర్శంగా నిలవడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది.షాద్ నగర్ లో ఏ రంగాల్లో చూసిన ఆయా రంగాల్లో ప్రత్యేకతను చాటుతున్న అన్ని వృత్తులు న్యాయవృత్తి, రాజకీయాలు, సామాజిక సేవ ఇలా అన్ని రంగాలలో ప్రత్యేకతను చాటుతూ ఉన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు. మన షాద్నగర్ పేరు ఇలాగే ప్రతిష్టాత్మక విజయాల పరంపరను కొనసాగిస్తూ ఉండాలని ఆశిస్తున్నాను.

# సందడిగా మోడరన్ స్టాఫ్ మారేడుమిల్లి యాత్ర..

రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల స్టాఫ్ విహారయాత్రలో భాగంగా ఆదివారం మారేడుమిల్లిని సందర్శించారు. ఈ సందర్భంగా గడి బాపనమ్మ ఆలయాన్ని, 12 వ శతాబ్దంలో పురాతన శివాలయాన్ని దర్శించారు. అదేవిధంగా జలతరంగిణి వాటర్ ఫాల్స్ నందు ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ ... నిరంతరం ఉద్యోగ విధులతో గడిపే స్టాఫ్ కి ఆటవిడుపుగా, ఉల్లాసంగా ఉండడానికి ఇటువంటి విహారయాత్రలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్ మాట్లాడుతూ....విహారయాత్ర వల్ల స్టాఫ్ అందరూ నూతన ఉత్తేజాన్ని పొందారన్నారు.మోడరన్ అకాడమిక్ డైరెక్టర్ కె.



సాయిరాం చౌదరి,ఇంటర్ మీడియట్ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్.శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

# డి పి ఎం ఎస్ ద్వారా చెల్లిస్తున్న లేబర్ సెస్స్ నిధులు దోచుకోవడం ఆపండి

**- సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు కై పోరాడుదాం.**

**- ఈనెల 12 జరిగే సదస్సుకు భవన నిర్మాణ కార్మికులు తరలిరండి.**

**- ఏపీ బిల్డింగ్ మరియు కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పిలుపు..**



కాకినాడ, డిసెంబర్ 7 (నిజం ప్రతినిధి):కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం కార్మికుల సమస్యలపై నెలవారి సమావేశం కాకినాడలో స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద టీ.అన్నవరం అధ్యక్షతన ఆదివారం ఉదయం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ మరియు కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. అన్నవరం మాట్లాడుతూ ప్రతినెల మొదటి ఆదివారం వీర్ థియేటర్ వద్ద నిర్మాణ కార్మికుల సమావేశం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో భవన నిర్మాణ కార్మికులు సభ్యులుగా చేరాలని,నమోదు చేయించుకున్న గుర్తింపు కార్డు పొందిన ప్రతి కార్మికుడు తమ కార్డును రెన్యువల్ చేయించుకోవాలని, పథకాలు అమలు అయ్యేసరికి కార్డులు రెన్యువలు లేకపోతే పథకాలు వర్తింపవని ఆయన అన్నారు. తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్స్ట్రక్షన్ రంగం అనేది చాలా కీలకమైనదని, భవన నిర్మాణ కార్మికులు నిర్మాణాలు చేపట్టేటప్పుడు అనేక ప్రమాదాలు జరుగుతుంటాయని, ఈ నీ నిర్మాణ కట్టడాల్లో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులు కొన్ని సందర్భాల్లో ప్రాణాలుకోల్పోతున్నారని, కుటుంబాన్ని పోషించే కుటుంబ యజమాని మృతి చెందడంతో కుటుంబం చిన్న భిన్నం అవుతుందని, పిల్లల చదువులు, పెళ్లిళ్లు లాంటి కార్యక్రమాలు చేయుటకు ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయని ఆయన అన్నారు.ఈ సదస్సుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో ఉన్న భవన నిర్మాణ కార్మికులు తాపీ మేస్త్రీలు, ఎలక్ట్రీషన్లు, పెయింటర్లు, కార్పెంటర్లు, టైల్స్, మార్బుల్స్, గ్రానైట్స్, వెల్డర్స్, ప్లంబర్, మట్టి పని చేయువారు తదితర రంగాల కార్మికులు తరలిరావాలని, సంక్షేమ బోర్డు పథకాలు అమలుకై ఐక్యంగా పోరాడదాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి త్రిమూర్తులు, రమణ, నమ్మి బాలకృష్ణ, శ్రీనివాస్, యేసు,తోట శ్రీనివాస్, రామకృష్ణ, చిన్న , కృష్ణ,తదితరుల యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# పుర్లకుంట,కాషాగూడెం ను అన్ని విధాలుగాఅభివృద్ధి చేస్తా





**- జనగాం గ్రామ సర్పంచ్ అభ్యర్థి అమనగంటి తిరుమలేశ**

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్07,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పూర్లకుంట,కాషాగూడెం లో జనగాం గ్రామ సర్పంచ్ అభ్యర్థి అమానగంటి తిరుమలేశ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంకా అభివృద్ధికి నోచుకోలేదు,ఇక్కడ ప్రజలు బాధలు కష్టాలు చెప్పుకోలేని దయనీయ స్థితిలో ఉన్నారు.వారికి మంచినీరు,సీసీ రోడ్లు,వీధి దీపాలు,లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు.అదేవిధంగా కాషాగూడెంలో 30 నుండి 40 కుటుంబాలు అక్కడ చాలా సంవత్సరాలు గా జీవనం సాగిస్తున్నారు.కానీ వారి ఇళ్ళకి పట్టాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.కచ్చితంగా వారి సమస్యను ఎమ్మార్వో,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అతితొందర్లోనే వారికి పట్టాలు అందేలా వారికి కృషి చేస్తానని తిమ్మలేశ అక్కడి ప్రజలకు తెలియజేశారు.అదేవిధంగా పూర్లకుంట గూడెం లో ప్రధానమైన సమస్య గూడెంలో ఎక్కువగా వృద్దులు ఉన్నందున వారు రేషన్ బియ్యం,జనగాం గ్రామానికి వచ్చి తీసుకోవాలి అంటే వారు రాలేని పరిస్థి ఉంది కావున ప్రతినెలా గూడెంలో ఉన్న వృద్ధులని గుర్తుంచి నేరుగా వారింటికే రేషన్ బియ్యం అందేలా వారికి హామీ ఇచ్చారు.ఇలాంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా అని అమనగంటి తిరుమలేశ ప్రజలతో మాట్లాడారు.ఈ ప్రచారంలో తండ ఫణి,శివ,మహేష్,వెంకటేష్,యువకులు,గూడెం ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల ప్రజా వంచక పాలన పై భారతీయ జనతా పార్టీ మహాధర్నా

**-భారీ సంఖ్యలో తరలివెళ్లిన శేరిలింగంపల్లి బీజేపీ శ్రేణులు.**

శేరిలింగంపల్లి,డిసెంబర్ 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మహిళలు,విద్యార్థులు, యువత , రైతులకు,ఉద్యమకారులకు, జర్నలిస్టులకు మరియు అన్ని వర్గాల ప్రజలకు మొండిచేయి చూపిస్తున్న హస్తం సర్కార్, కాంగ్రెస్ పాలనలో అభివృధి శూన్యం, ఇచ్చిన హామీలు మరిచిపోయారు,పాలన గాలికి వదిలేశారు, సామాన్యుడిని రోడ్డుపైకి తీసుకొచ్చారు, రాష్ట్రాభివృద్ధి పాతాళానికి తొక్కేస్తున్నారు...బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల ప్రజా వంచక పాలనపై నిరసనగా ఇందిరాపార్క్, ధర్నాచౌక్ వద్ద నిర్వహించబోయే మహాధర్నా కార్యక్రమానికి భారీసంఖ్యలో తరలివెళ్లిన శేరిలింగంపల్లి బీజేపీ శ్రేణులు, మసీద్ బండ బీజేపీ కార్యాలయంకు చేరుకున్న నాయకులు, కార్యకర్తలతో బయలుదేరి వెళ్ళి మహాధర్నాలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 అబద్ధాలు , 66 మోసాలతో గెలిచిన కాంగ్రెస్ పాలనలో అభివృధి శూన్యమని,ఇచ్చిన హామీలు మరిచి, పాలన గాలికి వదిలేసి, సామాన్యుడిని రోడ్డుపైకి తీసుకొచ్చి, రాష్ట్రాభివృద్ధి పాతాళానికి తొక్కేస్తున్నారన్నారు, హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురి చేసి,డబ్బులు వసులు చేస్తున్నారనీ, హెచ్.సి.యు ల్యాండ్స్ కబ్జాకు ప్రభుత్వమే ప్రయత్నించడం దారణమన్నారు,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం గత పదేళ్ల గా కృషి చేస్తుంది కేంద్ర ప్రభుత్వం, మన ప్రధాని మోదీ నీ కొనియాడారు, ఎన్నో రకాలుగా రాష్ట్రంలో ఏ ప్రభుత్వమున్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తూనే ఉందన్నారు, రాబోయే తరాల భవిషత్తు కోసం ఒక్క అవకాశం బీజేపీ కి ఇవ్వాలన్నారు, రాబోయే ఎంపిటిసి, జెడ్పీటీసీ, జిహెచ్ఎంసి, అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత కాంగ్రెస్, ఉనికి కోల్పోయిన బి.ఆర్.ఎస్ పార్టీలను పక్కకు పెట్టీ బీజేపీనీ గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు,వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







# భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ కి కృతజ్ఞతలు తెలిపిన టీపీసీసీ కన్వీనర్ కనుబుద్ది దేవా

భద్రాచలం డిసెంబర్ 7(నిజం చెపుతాం న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా:భద్రాచలం డిపో మేనేజర్ పి జంగయ్య ఇటీవల పైడిగూడెం గౌరారం బస్ రోడ్డు ను పరిశీలించడానికి విచ్చేసిన సందర్భంగా ఆదివారం మరియు మిగతా సెలవు దినాల్లో కూడా బస్ సర్వీస్ ను నడపాలని ప్రయాణికులు మరియు స్కూల్ పిల్లలతో కలిసి కనుబుద్ధి దేవా వినతి పత్రం అందజేశారు స్పందించిన డిఎం, నేటి నుంచి గౌరారం బస్సును ప్రారంభించారు ఈ సందర్భంగా కనుబుద్ధి దేవా మాట్లాడుతూ సుమారు 15 గ్రామల ప్రజలకు బస్ సర్వీస్ ఎంత ఉపయోగంగా ఉంటుందని వ్యాపారస్తులు,అప్రంటీస్ విద్యార్థులు, షాప్స్ లో



పనిచేసే చిరు ఉద్యోగులు మరియు ప్రయాణికులు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# భద్రాచలంలో బిఆర్ఎస్ కూటమి ప్రచార జోరు

**- సిఎస్ఐ చర్చిలో క్రైస్తవ సోదరులను కలిసిన మానే**

భద్రాచలం డిసెంబర్ 7(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సిపిఎం,గోండ్వానా దండకారణ్య పార్టీ, ఆదివాసి జెఎసి మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మానే రామకృష్ణ, కూటమి వార్డు సభ్యులు ఆదివారం భద్రాచలం పట్టణంలో ప్రచారాన్ని హొరెత్తించారు.అన్ని ప్రధాన కూడళ్ళలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.భద్రాచలం పట్టణ సమగ్ర అభివృద్ధికి తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు ఓటర్లకు హామీ ఇచ్చారు. పట్టణంలోని 20 వార్డుల్లో కూడా జోరు ప్రచారం కొనసాగింది. సిఎస్ఐ చర్చిలో క్రైస్తవ సోదరులను కలుసుకొని మానే రామకృష్ణ ఓట్లను అభ్యర్థించారు. అదేవిధంగా వివిధ స్వచ్ఛంద సంస్థల



సభ్యులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, సిపిఎం, గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసి జేఏసీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ముఠాపురం లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన మహాకూటమి అభ్యర్థి ఏలూరి రామారావు

**- ఉంగరం గుర్తు ప్ల కార్డు లతో గ్రామంలో విస్తృత ప్రచారం.**

**- ప్రచారానికి కదం తొక్కిన మహాకూటమి నాయకులు, కార్య కర్తలు.**

**- ఉంగరం గుర్తుకే మన ఓటు అని నినాదాలతో గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్న మారుమోగుతున్న ముఠా పురం.**

**- మహా కూటమి అభ్యర్థి ఏలూరి రామారావు.**



పాలేరు, మోటా పురం. డిసెంబర్ 07 ( నిజం చెపుతాం న్యూస్)నేలకొండపల్లి మండలం ముఠాపురం లో మహా కూటమి అభ్యర్థి ఏలూరి రామారావు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మహాకూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులతో ఉంగరం గుర్తు ప్లకార్డులు పట్టుకొని గ్రామంలో గడప గడపన ఓటర్ మహాశయులకు కలిసి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలతో ఆయన ప్రచారానికి కదం తొక్కారు. గ్రామంలో మహా కూటమి నాయకులతో పెద్ద ఎత్తున సందడి నెలకొన్నది. అన్ని పార్టీలు బలపరిచిన ప్రజలందరికీ ఏలూరి రామారావు బరిలో నిలవడంతో గ్రామం లో ఎన్నికల జోరు పెరిగింది. రైతు బిడ్డ గా, గ్రామం లో పెద్దగా అందరి వాడుగా పేరు పొందారు.దీంతో మహా కూటమి విజయం దిశలో ప్రచారం లో దూసుకెళుతోంది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రామారావు మాట్లాడుతూగ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో మహా కూటమి నాయకుల సహకారం గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఇతర వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో మహా కూటమి అభ్యర్థిగా తనకు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాను చేసిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తానన్నారు. కాగా ప్రచారంలో మహాకూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ గా నరాల సత్యనారాయణ

భద్రాచలం డిసెంబర్ 7(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ పొలిటికల్ జేఏసీ ని హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగింది.తెలంగాణ పొలిటికల్ జేఏసీ ప్రజా సమస్యలపై రాజీలేనిపోరాటం చేస్తుంది. ప్రజలే మా ధైర్యం, ప్రజల కోసమే మా పోరాటం అనే నినాదంతో ఏర్పడినదే తెలంగాణ పొలిటికల్ జేఏసీవైస్ చైర్మన్ గా ధారావత్ గణేష్ నాయక్, వట్టం ఉపేందర్, అంగోతు రాంబాబు, సెక్రటరీ జనరల్ గా బత్తుల సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా బానోతు. హుస్సేన్ నాయక్, పూనెం శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా తోడేటి శంకర్ గౌడ్, అనంతుల మధు, రాష్ట్ర కార్యదర్శులుగా తుల్జా రెడ్డి, పాలకుర్తి కృష్ణ, సంగిశెట్టి క్రిస్టా ఫర్, మహిళా కార్యదర్శిలుగా కంచర్ల మంజూష, కందుకూరి శ్వేత, సింగరాజు శ్యామల, రాష్ట్ర కమిటీ సభ్యులుగా మాలోతు రామన్న నాయక్, తునికి పాటి చారి, ఇస్లావత్ సంతోష్ నాయక్, కుక్క సత్యం గౌడ్ ను నియమించినట్లు తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.తెలంగాణ పొలిటికల్



జేఏసీ రెండు తీర్మానాలు చేయడం జరిగింది1,తెలంగాణ ఉద్యమకారుల కోసం రెండు వేల మందితో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేయాలని తీర్మానం చేయడం జరిగింది.2.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని 3500 మందితో ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయాలని తీర్మానించడం జరిగినది అని తెలంగాణ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు

# గరిడేపల్లి సుజాత రామారావును గెలిపించండి

**-గ్రామ అభివృద్ధికి సహకరించండి.**

**- కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.**

పాలేరు, సుర్దేపల్లి. డిసెంబర్ 07 ( నిజం చెపుతాం న్యూస్ )మన సుర్దేపల్లి గ్రామ పంచాయితి ప్రజలారా! నమస్కారం! మార్పు కోసం, మారుతున్న కాలానికి అనుగుణంగా మన గ్రామ అభివృద్ధి కోసం, మనందరి సుప్రచితురాలు, రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఆశీస్సులతో నిస్వార్థ సేవకురాలుగా , మీ గ్రామ బిడ్డగా, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేయుచున్న మీ గరిడేపల్లి సుజాత గారికి. మీ ఆశీస్సులుగా, మీ ఓటు కత్తెర గుర్తుకే వేసి, మన గ్రామ భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం ఇవ్వండి.అలాగే పోటీచేస్తున్న మన కాంగ్రెస్ మద్దతు అభ్యర్థికి ఓటు వేసి, సర్పంచ్‌కు తోడుగా నిలవండి.మీ అభివృద్ధికి పునాది వేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేయండి! సర్పంచ్‌కు కత్తెర గుర్తు ఓటు వేసి గెలిపించండి.పోలింగ్ తేది మర్చిపోకండి! డిసెంబర్ 14, 2025. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు.మన ఓటు కత్తెర గుర్తుకే! సుర్దేపల్లి అభివృద్ధికి, మార్పుకు కాంగ్రెస్ పార్టీని ఆదరించండి.



# స్టూలు గుర్తుకు ఓటెద్దాం.ఉన్నత విద్యావంతుడిని గెలిపిద్దాం.

**- 4వ వార్డు పోరులో నిలిచిన పోస్ట్ గ్రాడ్యుయేట్.**



బయ్యారం:డిసెంబర్. 07.(నిజం చెపుతాం)బయ్యారం గ్రామపంచాయతి పరిధిలో ఉన్నత చదువులు చదివి వార్డు పోరులో నేను సైతం అంటూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 4వ వార్డుకు పోటీ చేస్తున్న అభ్యర్థి రచ్చ చంద్రమౌళి.కేవలం పదవుల కోసం నేను పోటీ చేయడం లేదని, గ్రామ,వార్డు సమస్యల పరిష్కారమే తన ప్రధాన అజెండాగా,గ్రామపంచాయితి నుండి వార్డులకి వచ్చే నిధులలో ప్రతి రూపాయిని నిజాయతీగా,పక్కాగా ప్రజల అవసరాలకు ఖర్చు చేయించడమే తన ధ్యేయంగా, అవినీతికి తావులేకుండా,వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని.ఆధునిక ఆలోచనలతో, సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన నన్ను ఆదరించి 4వ వార్డు ఓటరు మహాశయులు తమ అమూల్యమైన ఓటును స్టూలు గుర్తుకు వేసి వార్డు సభ్యునిగా గెలిపించి,ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని,4వ వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నానని రచ్చ చంద్రమౌళి అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు అభ్యర్థిగా గంగనమౌని శేఖర్..

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 07( నిజం చెపుతాం న్యూస్ ) :- బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి, పేదల పెన్నిధి, యాదాద్రి భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో జగత్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు అభ్యర్థిగా శ్రీ గంగనమౌని శేఖర్ యాదవ్ గ్రామ అభివృద్ధికి, తోడ్పడుతానని అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని, మనకు కావలసిన ప్రతి వనరులను సమకూర్చి, నా వంతు కర్తవ్యంగా మీ అందరి సలహా సూచనలతో మన 4వ వార్డు అభివృద్ధికి తోడ్పడుతానని, త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో గౌను గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని కోరారు..




# భారీ మెజార్టీతో కళావతి లింగయ్య గౌడ్‌ని గెలిపించండి

**- బీజేపీ జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి**

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 7(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలం రహీంఖాన్ పేట గ్రామంలో బీజేపీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుధాగాని కళావతి లింగయ్య భారీ జనంతో డప్పు చెప్పులతో కోలాటం తో ప్రచారం ర్యాలీ నిర్వహించారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న బీజేపీ జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి గడప గడప తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం నిర్వహించారు కత్తెర గుర్తుపై ఓటేసి గెలిపించండి.గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తారు రోడ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందజేస్తూ మౌలిక వసతులు నిరుపేద కుటుంబలకు అండగా ఉంటారు కత్తెర గుర్తు పై ఓటేసి గెలిపించే బాధ్యత మీది గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది అన్నారు.అలాగే పోటీచేసే వార్డు సభ్యులను కూడా గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# యాదాద్రిలో భక్తజన సందోహం





యాదగిరిగుట్ట,డిసెంబర్7(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆలయంలో నిత్య ఆరాధనలు సాంప్రదాయకంగా జరిగాయి. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారి ఆలయానికి భక్తులు విచ్చేశారు..దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది..క్యూ లైన్లో భక్తులు బారులు తీరారు.ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది.ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు.భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.నిత్యా కల్యాణం,లడ్డు ప్రసాదం కౌంటర్లు,సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద కల్యాణ కట్ట,పుష్కరిణి,వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**- సర్పంచ్ అభ్యర్థి వట్టేపు శ్రీనివాస్**

ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 7(నిజం చెపుతాం) ఆత్మకూరు మండలంలోని మోదుబాయి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వట్టేపు శ్రీనివాస్ ఇంటింటికి తిరిగి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.గెలిపిస్తే మోదుబాయిగూడెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని పలు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవమైన ఆరేపల్లి సర్పంచ్ బానోత్ కవిత

**- సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

నేరడిగొండ డిసెంబర్ 07( నిజం న్యూస్, రిపోర్టర్ ): ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని ఆరేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన బానోత్ కవిత రవి గార్లను మరియు వార్డు మెంబర్లుగా ఆడే సక్కు బాయి, జాదవ్ ప్రేమ్సి%శీ%గ్, రాథోడ్ ప్రేమ్సింగ్, కోట్నాక్ భీంరావ్, కుంరం సునీత బాయి గార్లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆశీర్వాదం తీసుకున్నారు.





# అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్07,(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు కలిసి ఏర్పాటుచేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేసి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం సందర్భంగా స్వామివారికి నైవేద్యాన్ని సమర్పించారు.ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరి మీద ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో మెలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు, భక్తులు,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో కాలిన ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్


**- ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా కృషి చేస్తా**

గుడిహత్నూర్ డిసెంబర్ 07(నిజం న్యూస్, ప్రతినిధి ):గుడిహత్నూర్ మండలంలోని తోషం తాండ గ్రామానికి చెందిన జాదవ్ ఇండ్లు నిన్న షాట్ సర్క్యూట్ అయి ఇండ్లు మొత్తం కాలిపోయిన విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈరోజు కాలిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ, ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని ఆందోళన చెందొద్దని ధైర్యం చెప్పారు.



# సైబరాబాద్ లో వీకెండ్- స్పెషల్ డ్రంక్- డ్రైవ్- 426 మందిపై కేసులు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 426 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 323 ద్విచక్ర వాహనదారులు, 17 ఆటోలు, 85 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ు 368 మంది 35 %ఎమ్జ/100 ఎశ్రీ% నుంచి 200 %ఎమ్జ/100 ఎశ్రీ% మధ్య, 43 మంది 201 %ఎమ్జ/100 ఎశ్రీ% నుంచి 300 %ఎమ్జ/100 ఎశ్రీ% మధ్య, 15 మంది 301 %ఎమ్జ/100 ఎశ్రీ% నుంచి 550 %ఎమ్జ/100 ఎశ్రీ% మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత %-%2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (01.12.2025%-%06.12.2025)లో మొత్తం 410 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 41 మందికి జరిమానా, జైలు శిక్ష, 21 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 348 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.



# ట్రస్మా వైరా డివిజన్ ఉపాధ్యక్షులుగా ఇంద్రారెడ్డి

నిజం న్యూస్ డిసెంబర్ 07 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము)ఏన్కూర్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వైరా డివిజన్ ఉపాధ్యక్షులుగా సాయి విద్యానికేతన్ కరెస్పాండంట్ బండ ఇంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎంపిక ఆదివారం ట్రస్మా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాంతారావు అధ్యక్షతన నాగులవంచ లో గల శ్రీ ఆదర్శ విద్యాలయం లో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో ఏన్కూర్ మండలం సాయి విద్యానికేతన్ విద్యాలయం కరెస్పాండంట్ బండ ఇంద్రారెడ్డి



ట్రస్మా వైరా డివిజన్ ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు....ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ హక్కుల కోసం తమ వంతు ప్రయత్నం చేసి గ్రామీణ ప్రాంతంలో అక్షరాష్యతను పెంచుటకు కృషి చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ ఖ్యాతిని పెంచుటకు కృషి చేస్తానని అన్నారు....డివిజన్ లో గల ప్రైవేట్ స్కూల్స్ అందరూ కరెస్పాండంట్స్, జిల్లా కమిటీ వారు ఇంద్రారెడ్డి ని అభినందించారు

# హుజూర్ నగర్‌లో ఘనంగా16వ భగవద్గీత ప్రవచనాలు





హుజూర్ నగర్ డిసెంబర్ 7 నిజం చెపుతాం న్యూస్ భగవద్గీతప్రవచనాలుహుజూర్‌నగర్ పట్టణంలో వర్థక సంఘం భవనంలోభగవద్గీత ప్రవచనలుప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడిందిమహిళా భక్తుల ఆధ్వర్యంలో జరిగిన విష్ణు సహస్రనామ పారాయణం మరియుభగవద్గీత అధ్యయనం కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిభగవంతుని దివ్య అనుగ్రహాన్ని పొందారు ప్రవచనకర్త. మన్ హృషీకేశ్ దాస్ మాట్లాడుతూ16వ అధ్యాయం దైవాసుర సంపద్ విభాగ యోగం యొక్క సారంషాన్నిస్పష్టంగా మరియు భావపూర్వకంగా వివరించారు16వ అధ్యాయంలో శ్రీకృష్ణుడుదైవ గుణాలు మరియు అసుర గుణాల మధ్య స్పష్టమైన భేదాన్ని తెలిపారుదైవ గుణాలుశాంతివినయం, ధర్మం, భక్తి, సత్యం వంటి గుణాలు మనిషిని ఆధ్యాత్మిక పురోగతి వైపు నడిపిస్తాయిఅసుర గుణాలుఅహంకారం, ద్వేషం క్రూరత్వంజీవితాన్ని బంధనం మరియు బాధ వైపు నడిపిస్తాయిఈ అధ్యాయం ద్వారా మంచి గుణాలను పెంపొందించుకోవడం జీవితం పవిత్రం అవుతుందిఅనే ఆధ్యాత్మిక సందేశం అందించబడింది అన్నారుకార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినమట్టపల్లి శ్రీమన్నారాయణ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీప్రసాద దాతలు దాసా నాగేశ్వరరావు ధర్మపత్ని సత్యవతి ఆధ్వర్యంలోతమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు రుచికరమైన ప్రసాదాన్ని సమర్పించి,భగవంతుని సేవలో భాగమయ్యారు ఈకార్యక్రమంలో భక్తులు మట్టపల్లి శ్రీమన్నారాయణతమ్మన సుజాత నాగలక్ష్మి శ్రీదేవి మట్టపల్లి సత్యనారాయణ మట్టపల్లి వెంకట నారాయణ జూలకంటి ఉపేంద్ర కాటేపల్లి నర్సింహరావు భోగ్గవరపు రాధ బండి నాగేశ్వరరావుఅత్నూరి ఆంజినేయులు వెంకటలక్ష్మి మహేష్ చేపూరి నరసింహ రావు శేఖర్ పేదల నాని.పాలి శెట్టివెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆత్మహత్యలు వద్దు పోరాడి హక్కులు సాధించుకుందాం



హుజూర్ నగర్ డిసెంబర్ 7 నిజం చెపుతాం న్యూస్ ధూళిపాల శ్రీనివాసరావు బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుబీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచే విషయంలోఅన్యాయం జరిగిందని నిప్పంటించుకొని హైదరాబాదులో ఆత్మహత్యకి పాల్పడిన ఈశ్వర చారిని స్మరిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీల కోసం తన ప్రాణాలర్పించిన ఈశ్వర్ చారి ప్రతి బీసీ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆత్మహత్యలు వద్దని పోరాడి బీసీ హక్కులు సాధించుకుందాం అన్నారు.ఆయన ప్రాణ త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వం వారి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా అందించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బీసీ ఉద్యమం ఏ స్థాయిలో ఉందో ప్రభుత్వం గుర్తించాలన్నారు.బీసీ రిజర్వేషన్ కోసం తన ప్రాణాలర్పించిన ఈశ్వర చారి కి జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ నుండి నివాళులర్పిస్తు వారి కుటుంబానికి ఆయన సానుభూతి తెలియజేశారు. భవిష్యత్తులో ఎవరు కూడా ఇటువంటి నిర్ణయాలు తీసుకోకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు, లక్కవరం గ్రామ అధ్యక్షులు ఒరుగంటి మధు, చేపూరి నరసింహ చారి, చిలక రాజ్ అజయ్ కుమార్, కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, కొట్టు శేఖర్, ఎస్.కె.హసన్మియా, జి సైదులు యాదవ్, కాలువ పెద్ద వెంకటేశ్వరావు బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా లడక బజారు అయ్యప్ప మాలదారుల



మధిర డిసెంబర్ 7 నిజం చెపుతాం స్థానిక లడక లో వేంచేసియున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఆదివారం లడక్ బజార్ అయ్యప్ప భక్త బృంద మాలదారులు అయ్యప్ప స్వామి సన్నిధానమునకు వెళ్ళుటకు చెరుపల్లి శ్రీధర్ స్వామి( చిన్నారి) గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టించుకున్నారు. లడక్ బజార్ కి చెందిన 30మంది అయ్యప్ప మాల దీక్ష చేపట్టి 41 రోజులపాటు నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో దీక్ష కొనసాగించి అయ్యప్ప సన్నిధానం శబరిమల మరియు పుణ్యక్షేత్రాల సందర్శనకు ప్రయాణమయ్యారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ కొనసాగిన ఇరుముడి కార్యక్రమంలో అయ్యప్ప మాలాదారుల బంధువులు, మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఇరుముడిలో బియ్యం వేసి స్వాములకు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ నిర్వాహకులు అయ్యప్ప మాలదారులు వలిశెట్టి శ్రీనివాసరావు స్వామి, సంగు సత్యనారాయణ స్వామి, బోర్ర శ్రీనివాస్ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

# ఈటూరు గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతా

**- సేవే లక్ష్యంగా అభివృద్ధికి బాటలు వేస్తా**

**- ఈటూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి వంగూరి దామోదర**



నాగారం డిసెంబర్ 07. నిజం చెపుతాంఈటూరు గ్రామాన్ని అన్ని వసతులతో కూడిన మోడల్ గ్రామంగా మారుస్తానని సర్పంచ్ అభ్యర్థి వంగూరి దామోదర్ వెల్లడించారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా అభివృద్ధి లక్ష్యాలను వెల్లడించారు.ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూసేవే నా లక్ష్యం అని పదవి ముఖ్యం కాదు అని అన్నారు.అభివృద్ధి కోసం ముందుకు వస్తున్నా. గ్రామం కోసం ఏ పని అయినా నిబద్ధతతో చేస్తా అని స్పష్టం చేశారు.

**- పూర్తి స్థాయి అభివృద్ధి ప్రధాన లక్ష్యం**

గ్రామంలో రహదారులు, డ్రైనేజీ, శుద్ధి నీటి వసతులు, కాలనీల్లో విద్యుత్ సమస్యల పరిష్కారం,పాఠశాలల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటానని చెప్పారు.గ్రామంలో ఏ సమస్య అయినా వాయిదా లేకుండా పరిష్కరిస్తా. ప్రజలు కోరిన అభివృద్ధి పనులు వెంటనే మొదలుపెడతా అని హామీ ఇచ్చారు.

**- యువతకు ప్రత్యేక ప్రోత్సాహం**

ఈటూరు యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, స్పోర్ట్స్ మెటీరియల్, ట్రైనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు.యువత ముందుకు వస్తే గ్రామం ముందుకు వెళ్తుంది అని దామోదర్ అన్నారు.

**- మోడల్ గ్రామం కోసం చర్యలు**

అంతర్గత రహదారుల పునరుద్ధరణ,స్ట్రీట్ లైట్ల పూర్తి వ్యవస్థ,చెరువుల అభివృద్ధి%–%కాలువల శుభ్రపరచడం,పాఠశాలల్లో డిజిటల్ క్లాస్రూమ్స్,మహిళా సంఘాల బలోపేతం,ఆరోగ్య శిబిరాలు, శానిటేషన్ చర్యలు తీసుకొని ఈటూరు గ్రామాన్ని మోడల్ గ్రామం గా తీర్చి దిద్దుతా అని అన్నారు.

# రామాపురం గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

**- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బూత్కూరి వెంకట్ రెడ్డి.**



కోదాడ (నడిగూడెం), డిసెంబర్ 07( నిజం చెపుతాం)నడిగూడెం మండలం రామాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బూత్కూరి వెంకట్ రెడ్డి ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.గ్రామ అభివృదే దేయంగా పనిచేస్తానని పార్టీలకతీతంగా సమస్యలను పరిష్కరిస్తారని పార్టీలకతీతంగా అర్హులందరికీ (పేదలందరికీ ) ఇందిరామ్మ ఇండ్లు వచ్చేలా చూస్తానని వారు అన్నారు.ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రామ పెద్దల సహాయ సహకారాలతో గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తానన్ని గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తానని గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ బ్యాట్ గుర్తుకే ఓటు వేసి నను గెలిపించాలని వారు అన్నారు.

# పెద్ద కందుకూర్ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

**-ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



యాదగిరిగుట్ట,డిసెంబర్7(నిజంచెపుతాం)బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పెద్ద కందుకూరు గ్రామంలో తమ పార్టీ బలపరిచిన గుండ్లపల్లి మంగ వెంకటేష్ గౌడ్ భారీ మెజార్టీతో గ్రామ ప్రజలు గెలిపించాలని ఉమ్మడి నల్గొండ జిల్లాడీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ బలపరిచిన పెద్ద కందుకూరు గ్రామ బీఆర్ఎస్ అభ్యర్థి గుండ్లపల్లి మంగ వెంకటేష్ గౌడ్ గెలుపును కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ చాలా కాలంగా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. గ్రామంలో మహిళలకు చీరలు పంచడంతోపాటు, యువకులకు, విద్యార్థులకు, గ్రామస్తులకు అనేక రకాలుగా సేవ కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ఆడపడుచుల పెళ్లిలకు ఆర్థిక సహాయం చేస్తున్నారని ఎవరైనా ఆపదలో ఉంటే వారిని ఆర్థికంగా ఆదుకొని వారికి అండదండగా నిలబడుతున్నారని అన్నారు. సేవా గుణం ఉన్నటువంటి గుండ్లపల్లి మంగ వెంకటేష్ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గెలిపిస్తేనే గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పెద్ద ఎత్తున విజయం సాధించడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గుండ్లపల్లి మంగ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తమను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తాము అనేక సంవత్సరాలుగా గ్రామస్తులకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తమ సేవలను గుర్తించి తమకు గ్రామస్తులు సహకరించాలని కోరారు..

# పదవి కోసం కాదు పల్లెర్ల అభివృద్ధి కోసం

**- సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్**



ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 7(నిజం చెపుతాం) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పల్లెర్ల గ్రామ సీపీఎం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ ప్రచారం నిర్వహిస్తు కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని గ్రామ ప్రజలను కోరారు.నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తానని,మౌలిక సదుపాయాలు రోడ్లు కల్పన కోసం తన సొంత నిధులు కేటాయిస్తానని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సీపీఎం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజయానందిస్తే సేవకుడిగా పని చేస్తా

**- ఉప్పుల దయాకర్**



నాగారం డిసెంబర్ 07.నిజం చెపుతాంస్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా విజయనందిస్తే సేవకుడిగా పని చేస్తానని మండల పరిధిలోని పేర బోయిన గూడెం గ్రామ సర్పంచ్ స్వాతంత్ర అభ్యర్థి ఉప్పుల దయాకర్ అన్నారు. గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి అధ్వానంగా ఉందని గెలిచిన వెంటనే రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తారని అన్నారు. గ్రామంలో యువత భవిష్యత్తు కోసం ముందడుగు వేసి విద్య ఉపాధి కోసం పాటుపడతానని అన్నారు. ప్రతినెల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. మేధావులు యువకులు ప్రజలు మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన గుత్పాల బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ - గ్రామస్తులు

**- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆడే గజేందర్**



నేరడిగొండ డిసెంబర్ 07(,నిజం న్యూస్, రిపోర్టర్ )బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు పెరుగుతోంది. గుత్పాల గ్రామం నుండి బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, అధికార పార్టీతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి సాధ్యం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన, అభివృద్ధి పట్ల కట్టుబాటు చూసే ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ లోకి వస్తున్నారు. అన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలతో గ్రామాలకు ప్రయోజనం ఏమీ లేదని, అభివృద్ధి వేగంగా కొనసాగేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ ఓడేపల్లి నరేందర్, భీం రావు పటేల్, లింగంపల్లి సురేష్, కొండా రాజేందర్, గస్కాంటి కిష్టయ్యా, ఉద్దుల పెద్ద గంగయ్య, లస్మన్న, లింగయ్య, గోడం జుగేందర్, గోడం లక్ష్మణ్, ఉయికే నాగో రావు, గోడం మంతు, పేందుర్ గణపతి తదితరులు ఉన్నారు.

# రమేష్ జాదవ్ గెలుపే లక్షంగా ముందుకు సాగాలి

– మీ గ్రామ అభివృద్ధి కోసం నామినేషన్ వేశారు

– బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్



గుడిహత్నూర్ డిసెంబర్ 07(నిజం న్యూస్, ప్రతినిధి, ):గుడిహత్నూర్ మండల పర్యటనలో భాగంగా బోథ్ శాసనసభ్యులు లి అనిల్ జాదవ్లి గుడిహత్నూర్ గ్రామ నాయకుల సమావేశంలో పాల్గొన్నారు....

గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రమేష్ జాదవ్ గెలుపే లక్షంగా ముందుకు సాగాలన

గుడిహత్నూర్ గ్రామ ప్రజలకు తన జీవితాన్ని అంకితం చేసి ప్రజా సేవే జీవిత ఆశయంగా

గ్రామ ప్రజలందరి ఆశీర్వాదల కోసం సర్పంచ్ గా బరిలో ఉన్నారని

తన రాజకీయ జీవితంలో మచ్చ లేని నాయకుడిగా అవినీతి లేని నాయకుడిగా నిలిచారాని.

ప్రజలందరూ ఆశీర్వదించి ఆదరించి భారీ విజయాన్ని అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు.

నాయకులు. కార్యకర్తలు. పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి.



నాగారం డిసెంబర్ 07.నిజం చెపుతాం అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి అని నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గడ్డం జలమ్మ ఉప్పలయ్య అన్నారు. గ్రామంలో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి పాటుపడతానని అన్నారు. గ్రామంలో విధుల వెంట విధి లైట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలు మేధావులు యువకులు మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు.

# ఘనంగా కట్ల చంద్ర శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు, రక్త దాన శిభిరం ఏర్పాటు..



శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – చందానగర్ లో కాంగ్రెస్ పార్టీ యువ నేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజక వర్గంలోని కార్యకర్తలు, నాయకులు , అభిమానుల మధ్య వేముకుంట గౌతమి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్ యువ డైనమిక్ నాయకుడు కట్ల చంద్ర శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారిని శాలువ తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు నిర్వహించిన రక్త దాన శిభిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ మొహమ్మద్ ఖాన్, హరికిషన్, అలీ అహ్మద్ ఖాన్, చంద్రమౌళి,మహమ్మద్ హనీఫ్, కామినేని వాసు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రచార జోష్‌తో హోరెత్తిన అయోధ్య








## సర్పంచ్ అభ్యర్థి వనిత వీరందరికీ భారీ మద్దతు

మహబూబాబాద్,07,డిసెంబర్, జిల్లా ప్రతినిధి ని జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్) మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామంలో ఆదివారం స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ విభాగం భారీ ర్యాలీ నిర్వహించింది కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వాంకుడోత్ వనిత వీరేందర్‌కు మద్దతుగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, జిల్లా( డి సి సి) అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేసి, పార్టీ అభ్యర్థిని ఘన విజయంతో గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు ర్యాలీ అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, అయోధ్య గ్రామం గతంలోనే కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలిచిందని గుర్తుచేశారు గ్రామంలోని అన్ని సమస్యలను పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. పోడు భూములు, ఫారెస్ట్ భూములకు త్వరలోనే పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు లవాణి పట్టాలకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సొంత హక్కుల పత్రాలు అందజేస్తామని తెలిపారు తావుర్య తండాకు వెళ్లే రహదారిపై బ్రిడ్జిని నిర్మిస్తామని, శనిగపురం చర్చి నుండి ముడుపుగల్ వరకు కొత్త రహదారి వేయిస్తామని ప్రకటించారు గ్రామ ప్రజలకు ఏ సమస్య ఉన్నా సర్పంచ్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు కూడా ఇవ్వకపోయినా, ప్రజా ప్రభుత్వం ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు జారీ చేసిందని వివరించారు. ఇంకా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు నిర్మించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.మద్యం, డబ్బుకు ఓటు అమ్ముకుంటే వచ్చే ఐదు సంవత్సరాల పాటు ఇబ్బందులు తప్పవు" అని హెచ్చరిస్తూ, వార్డు మెంబర్లు మరియు సర్పంచ్ అభ్యర్థిని గెలిపించి తన దగ్గరకు పంపుతారని గ్రామ ప్రజలపై నమ్మకం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జినుక రవీందర్, గిద్దల సురేష్, చెక్కల రాజు, జినుక నాగయ్య, కట్లోజి పాండురంగ చారి, నూనె కిరణ్, ఉబ్బ పెల్లి శ్రీను, హెచ్చు ఉప్పలయ్య, దాసరి ఉప్పలయ్య, గుడిసె వెంకన్న, హెచ్చు కృష్ణ, భూక్య చిరంజీవి, భూక్య ఓంజి, పబ్బతి వీరన్నతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాల పోస్టర్ విడుదల

జడ్చర్ల డిసెంబర్ 7 (నిజం చెపుతాం) గంగాపూర్ గ్రామంలోని యువకులు , క్రీడాకారులు రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ , వార్డు మెంబర్ అభ్యర్థులకు గ్రామంలో చేయాల్సిన అభివృద్ధి పనులు, కార్యక్రమాలు , తీర్చాల్సిన సమస్యల యొక్క డిమాండ్ల పోస్టర్ ను విడుదల చేశారు. దీనిలో ముఖ్యంగా గ్రామ యువతకు క్రీడాకారులకు క్రీడా మైదానం, ఉద్యోగార్థులు విద్యార్థుల కోసం ఒక గ్రంథాలయం, అదే విధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాయిలెట్స్, ప్రహరీ గోడ , మినరల్ వాటర్ ప్లాంట్ , చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీ నిధుల పారదర్శంగా వినియోగించాలని, యువతీ యువకులకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామంలోని ముఖ్య జంక్షనలో సి సి కెమెరాలు ,గ్రామంలోని మైనర్ లకు మద్యం, సిగరెట్ల అమ్మకం నిషేధించాలని , ప్రభుత్వ భూములను యువత భవిష్యత్తు కోసం వినియోగించాలని, ప్రభుత్వ సిబ్బంది పని తీరు పై పర్యవేక్షణ అవినీతి నిర్మూలన ముఖ్య లక్ష్యాలుగా పోస్టర్ విడుదల చేసి సర్పంచ్ అభ్యర్థులతో గ్రామ యువత వారి డిమాండ్లను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని యువజన సంఘాల నాయకులు, యువ క్రీడాకారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యాశాఖలోని - సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రవేశ పెట్టబోతున్న ఫేస్ రికగ్నైజ్ సిస్టమ్ (ఎఫ్ ఆర్ ఎస్) హాజరు విధానాన్ని స్వాగతిస్తున్నాం !





నిజం న్యూస్ డిసెంబర్07 (వైరా నియోజకవర్గ రిపోర్టర్ రాము) కానీ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అనగా జీతాల పెంపు విషయంలో ఫేస్కెల్ %ఽ% ఉద్యోగ భద్రత అమలు చేస్తూ ఫేస్ రికగ్నైజ్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్) హాజరు విధానం అమలు చెయ్యాలని సమగ్ర శిక్ష మెసెంజర్ల రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాదగిరి మరియు రుద్రగిరి డిమాండ్ చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల విధులపట్ల నియమ నిబంధనలు ఏవిధంగా అయితే నిర్ణయం తీసుకొని అమలు చేస్తుందో, అదేవిధంగా సమస్యల పరిష్కారంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని చిత్తశుద్ధితో అమలు చెయ్యాలని కోరుతున్నాం.సమస్యలు పరిష్కారం చెయ్యాలని అడిగితేనేమో ఇది సెంట్రల్ గవర్నమెంట్ పరిధిలోకి వస్తది, ఈ సమగ్ర శిక్షా సొసైటీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రాదు అని చేతులు దులుపుకుంటారు. ఇది చాలా విచిత్రం, విడ్డూరంగా ఉన్నది.కానీ మేము రాష్ట్ర విద్యాశాఖలో భాగమై, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అభివృద్ధికై సేవలు అందిస్తున్నాం.వాస్తవానికి సమగ్ర శిక్షా ఉద్యోగులకు నెలసరి వేతనం ఒక్కొక్కరికి..... 3,250/- రూపాయల నుంచీ 19,000/- రూపాయలు మాత్రమే పొందుతున్నారు. ఇట్టి ఉద్యోగాలకు వీరి అర్హతలు డిగ్రీ, బీ ఈ డి, టెట్ కంప్యూటర్స్ఇట్టి వేతనాలలోనే రవాణా ఖర్చులు బైక్-పెట్రోల్ %ఽ% స్మార్ట్ ఫోన్- విత్ ఇంటర్ నెట్ మెయింటైన్ చెయ్యాల్సి ఉంటది. శ్రమ దోపిడీ చేసే హక్కు ప్రభుత్వాలకు లేదు. ఇది శ్రమ దోపిడీకి నిలువెత్తు నిదర్శనం కాబట్టి చిత్తశుద్ధితో ప్రభుత్వం పునః ఆలోచన చేసి పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా - సమాన పనికి సమాన వేతనం లో భాగంగా సమగ్ర శిక్షా ఉద్యోగులకు పేస్కెల్ %ఽ% ఉద్యోగ భద్రత అమలు చేస్తూ ఫేస్ రికగ్నైజ్ సిస్టం (యాఫ్ ఆర్ యస్) హాజరు విధానం అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం.తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘ

# ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది: పవన్ కల్యాణ్

**- ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం**

**- బృహత్ గీతోత్సవంలో పాల్గొని భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్**

**- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ కృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.

# ఎంతో ఘనంగా చిల్డ్రన్ క్రిస్మస్

**- ఎల్లద్దాయి చర్చ్ పాస్టర్ అనుదీప్**



మహబూబాబాద్,07,డిసెంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)స్థానిక ఎల్లద్దాయి చర్చ్ లో చిల్డ్రన్ క్రిస్మస్ ఎంతో ఘనంగా జరిగింది. పాస్టర్ అనుదీప్ అధ్యక్షతన పిల్లలు జరిగిన ఈ కార్యక్రమంలో యేసుక్రీస్తు ప్రభువు వారు మానవాళి పాప విమోచన కొరకు తన పరిశుద్ధ రక్తమును కార్చుటకు భూమి మీదకు వచ్చారని, ఏసుక్రీస్తు ప్రభువు వారి యొక్క మార్గం తప్పకుండా అనుసరించి సమాజంలో మంచికి దోహదపడాలని ఈ కార్యక్రమము నిర్వహించడం జరిగింది అని పాస్టర్ అనుదీప్ అన్నారు. ఈ కార్యక్రమంలో వాక్యోపదేశకులుగా మోజస్ మరియు శ్వేత దంపతులు హాజరై పిల్లలకు దేవుని పాటాలు నేర్పారు. తదుపరి క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలందరికీ గిఫ్ట్స్ బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ అనుదీప్, అభిషేక్, ఉదయశ్రీ, సాహితీ, ఎస్తేరు జయశ్రీ, గోపి, శాంతి, రంజిత్, అనూష, అనూష, యుగేందర్, కీర్తన, ఎలీషమ్మ, పరిమళ, షైనీ, క్రీస్తు రాణి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని సవరణ చేయాలి

**- ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయాలి**



జడ్చర్ల డిసెంబర్ 7 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రోపాధ్యాయ సంఘం ( టి ఎస్ టి యు)రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా డిమాండ్...ఈరోజు జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్రోపాధ్యాయ సంఘ(టి ఎస్ టి యు) డిస్టిక్ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా విచ్చేసి విద్యా హక్కు చట్టాన్ని సవరణ చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ఇచ్చి పీఆర్సీ అమలుపరచాలని అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని కోరారు. నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాహేర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గిరివర్ధన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హమీద్‌అలీ హెడ్ క్వార్టర్ సెక్రెటరీ మహమ్మద్ రహమతుల్లా జిల్లా బాధ్యులు డాక్టర్ షేక్ ఫరీద్ శశిధర్ మల్లికార్జున్ మోహన్ శరణప్ప మురళి శ్రీనివాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయ కార్యనిర్వహణాధికారి ప్రకాశ్ కు పూల గుచ్చం అందించి శాలువా కప్పి అభినందనలు తెలిపిన నాయకులు..



రామగుండం డిసెంబర్ 7,( నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు కార్యనిర్వహణాధికారి గా బండి ప్రకాష్ ను నియమించిన సందర్భంగా శనివారం కలెక్టరేట్ లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్,రామగుండం నగర సమితి ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ లు పూల గుచ్చం అందించి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు.జిల్లాలోని రెవెన్యూ డిపార్ట్మెంట్ లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా అంచెలంచెలుగా ఎదిగి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు కార్యనిర్వహణాధికారి గా బాధ్యతలు స్వీకరించిన ప్రకాశ్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

# బదిలీ పై వెళుతున్న ఫైనాన్స్ మేనేజర్ ను సన్మానించిన గుర్తింపు సంఘం



**- ఏఐటియుసి నాయకులు**

రామగుండం డిసెంబర్ 7, (నిజం న్యూస్)సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఆడిట్ డిపార్ట్మెంట్ లో డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ గా పని చేస్తున్న పాకాల మోహన్ రావు ను జైపూర్ పవర్ ప్లాంట్ కు బదిలీ ఐన సందర్భంగా శనివారం సింగరేణి ఆర్జీ వన్ కార్యాలయంలో..సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు పూల గుచ్చం అందించి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,అర్జీ వన్ జి.ఎం.ఆఫీస్ ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి ఇజ్జగిరి రాజుతో పాటు, సిబ్బంది బి.పద్మ,జి. సుజిత్ కుమార్,వినోద్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

